# కళంక శోభ

అంగర కృష్ణ మోహన రావు

*కన్న ప్రేమకన్న పెంచిన మమకారం గొప్పది. అమాయకమైన ఆ బిడ్డ ప్రేమతో అపరాధం అంతా తుడిచి పెట్టుకొని పోయింది. ఇంతా అయిన తరువాత ఆ బిడ్డడే వచ్చి, "నువ్వా నాతల్లివేనా" అని ప్రశ్నించితే ఏ తల్లి అయినా ఏమని చెప్పగలదు?*

---

**"అమ్మా!"**—తల వంచుకొని వేళ్ళవైపు చూస్తూ నెమ్మదిగా పిలిచేడు రవి.

సోఫాలో కూచొని పేపరు చదువుతూన్న వరలక్ష్మి తలెత్తి చూసింది. కొద్ది దూరంలో ఓ సోఫా వెనుక ఆనుకొని నిలుచొని ఉన్నాడు రవి, చేతి వేళ్ళు సోఫా అంచు మీద రాస్తూ.

"ఏం, బాబూ!" అంది చిరునవ్వుతో.

రవి సందేహంగా తల్లి మొహంలోకి చూశాడు. తన వంకే సూటిగా చూస్తున్న ఆమె మొహం లోనికి ధైర్యంగా చూడలేక తల ప్రక్కకు త్రిప్పు కున్నాడు.

"ఏం కావాలి నాయనా?" తిరిగి అంది వరలక్ష్మి, సానునయంగా.

"అబ్బే. ఏం లేదమ్మా...ఏం లేదు"—కంగారుగా తడబడుతూ అని గబగబ అడుగులు వేస్తూ ఆగదిలోనుండి అవతలకు వెళ్ళిపోయాడు రవి.



## కళంక శోభ

వరలక్ష్మికి కొడుకు ప్రవర్తన ఏమీ అర్థం కాలేదు. ఉదయం నుండి గమనిస్తూంది; అలా ఏ మూడు నాలుగు సార్లో అయింది. దగ్గరకు వచ్చి ఏదో అడగబోవటం, తిరిగి తను ఏమిటని అడగబోయే సరికి, తడబడుతూ ఏమో అని వెళ్ళి పోవటం. కొడుకు అంతగా అడగబోయి సందేహిస్తున్న విషయమేదో అంతుపట్ట లేదు.

బరువుగా నిట్టూర్చి చేతిలో పేపరు, ఎదురుగా ఉన్న టీ పాయ్‌మీద ఉంచి, రవిగది నేపు బయల్దేరింది.

గదిలో రవి కుర్చీలో కూచొని, తల కొబులు అంచుకు ఆనించి, రెండు చేతులూ తల చుట్టూ వేసుకొని— దీర్ఘంగా ఆలోచిస్తున్నట్టు కూచొన్నాడు. అతన్ని అంతగా మథన పెడుతున్న విషయమేమయి ఉంటుందా అని ఓ క్షణం గది గుమ్మంలో తటపటాయించింది వరలక్ష్మి.

నెమ్మదిగా అతని దగ్గరకునడిచి వీపుమీద చెయ్యివేసి నిమురుతూ-"రవీ! అలా ఉంటున్నావేం బాబూ? ఇవాళ కాలేజీకి పోలేదేం?"— అంది లాలనగా.

రవి కుర్చీలోంచి లేచాడు. ఆమె వంక చూడకుండా ప్రక్కనున్న కిటికీ దగ్గరకు నడిచి బయటికి చూస్తూ నిశ్శబ్దంగా ఉండి పోయాడు.

" నువ్వలా విచారంగా ఉంటే నే నెలా చూడను బాబూ? చెప్పవా, నీ మనస్సులో ఏం ఉందో? నువ్వేం అడిగితే కాదన్నాను నాయనా" అంది సానునయంగా అతని దగ్గర నిలబడి వీపు మీద చెయ్యివేసి.

"అమ్మా..." అన్నాడు రవి బొంగురుగా.

" చెప్పు నాయనా ఏమిటో?" ప్రోత్సహిస్తూ అంది.

"అమ్మా... ఇంత ప్రేమగా చూస్తున్నావు నన్ను. నువ్వు నా ప్రియాతిప్రియమైన తల్లివి కావని ఎలా అనుకోనమ్మా....."

" బాబూ!" అదిరిపడి వీపుమీద చెయ్యిని ఒక్క ఉదుటున వెనక్కు లాక్కుంది వరలక్ష్మి.

"అవునమ్మా. ఈ వేళ నేను తెలిసికొన్న ఒక విషయం ఉదయం నుండి నా మనస్సును కలచి వేస్తూంది. చెప్పమ్మా— అసలు నేను నీ కొడుకు నేనా? కాకపోతే మరెవర్ని? నే నెవర్ని?"

"బాబూ!" అరిచింది వరలక్ష్మి. ఈ మారెంత ఆపుకొన్నా దుఃఖం ఆగింది కాదు ఆమెకు. వెక్కి వెక్కి ఏడుస్తూ, అక్కడున్న పడక కుర్చీలో కూలబడింది—మొహం రెండు చేతులతో కప్పుకొని.

"ఇటువంటి దౌర్భాగ్యపుక్షణం వస్తుందేమో నని ఎంతగా భయపడ్డానో నాయనా.....నే నిటువంటి ప్రశ్నకు నీకెదురుగానిలువవలసి రాకూడదని ఎన్ని దేవుళ్ళకు మొక్కుకొన్నానో గదా..... అయినా నీకు తెలిసిపోయింది." వెక్కి వెక్కి ఏడుస్తూ అంది.

రవి మనస్సు వికలమై పోయింది. కిటికీ ఊచకు ఆన్చి ఉన్న చేతిమీద తలవాల్చి కళ్ళు మూసుకొని, పెదిమలు బిగించి, దుఃఖాన్ని ఆపుకోవటానికి ప్రయత్నిస్తూ అన్నాడు—

" నన్ను క్షమించమ్మా. నిన్ను ఇంత బాధ పెట్ట వలసి ఉంటుందనే ఎంతో సంకోచిం చాను. అయినా మనస్తాపాన్ని అరికట్టుకోలేక అడిగేశా.... ఎంత దౌర్భాగ్యపు బ్రతుకయి పోయిందమ్మా నాది."

"లేదు బాబూ. నువ్విది తెలుసుకోవటమే మంచిది. నీ మనస్సులోని అనుమానాలు నశించి పోవాలంటే ఇది తెలుసుకోవాలి. సానుభూతితో విని, అర్థం చేసుకొనే సంస్కారమూ, వికాసమూ ఉన్న వయస్సు వచ్చింది. కాబట్టే ఇది నువ్వు తెలుసుకొన్నా తప్పు లేదు."

వరలక్ష్మి పైటచెంగుతో కళ్ళు ఒత్తుకొంటూ లేచివెళ్ళి గదితలుపులు మూసివచ్చి కూచుంది.

• • •

"ఇది ఇరవై సంవత్సరాల పూర్వపు విషయం. అప్పటికి సుగుణాల రాశియైన


# తరచుగా మూత్ర విసర్జన

చక్కెరతోగాని, చక్కెర లేకుండగాని తరచుగా మూత్రం విసర్జించడం ప్రమాదకరమైన చిహ్నం. అది శరీర తత్వాన్ని ధ్వంసం చేయడమే కాకుండా, రోజు రోజుకు రోగిని మృత్యు సమీపానికి తీసుకువస్తూంటుంది. ఆరంభంలో శారీరకంగా కానీ, మానసికంగాకానీ శ్రమపడడానికి అయిష్టత, నడుం నొప్పి, దృష్టి మాంద్యం, తొడలవద్ద తిమ్మిరి, సర్వ సాధారణంగా బలహీనత మొదలైన లక్షణాలు కనబడుతూవుంటవి. ఈ లక్షణాలు గోచరించటంతోనే తగిన చికిత్స చేయకపోతే, వుత్తరోత్తరా అమితదాహం, ఆకలి, నోరు, గొంతు ఎండుకపోవుట, దురద, కాళ్లలో సంకటం, బరువు తగ్గటం, శరీరమంతా పొట్లు, కీళ్లవాతం, కళ్ల సార, టి. బి, కురుపులు, రాచపుండు, తదితర తీవ్రవ్యాధులకు గురికావలసి వస్తుంది. "సీసన్ చారం" బిళ్లలు వాడి వేలాది మంది శమనంపొంది మృత్యువాతపడకుండా తప్పించుకున్నారు. "సీసన్ చారం" బిళ్లలు ప్రాచీన యూనాని వైద్యసిద్ధాంతం ప్రకారం శాస్త్రీయంగా అరుదైన మూలికలతోను, వనస్పతుల సారములతోను, స్వాభావికమైన క్షారములతోను తయారుచేయబడ్డవి. ఈ చికిత్సమొదలుపెట్టిన రెండవ, లేదా మూడవ రోజునుంచే అమితదాహం మూత్రంలో చక్కెర తగ్గి, తరుచుగా మూత్రవిసర్జన చేయటం నిలిచిపోతుంది. కొద్దిరోజులలోనే మీకు సగానికి పైగా స్వస్థత చేకూరినట్టనిపించును. "సీసన్ చారం" ఖర్చు తక్కువ. నిరపాయమయినది. తీసుకొనడం సులభం. ప్రత్యేక కతినపథ్యాలుకానీ, ఉపవాసాలు చేయవలసిన అవసరంకానీ వుండవు. రోగులు పుష్టికోసంబలప్రవర్ధకమైన వివిధపదార్థములను భుజించవచ్చును. కోరినవారికి పూర్తి వివరాలుకల సారస్వతం ఇంగ్లీషులో పంపబడును. 50 బిళ్లల ఖరీదు 6.75 న.పై. మాత్రమే. పోస్టేజి నిమిత్తము రూ. 1—6. న.పై. అదనము. (ఒకేసారి రెండు, అంతకు పైగా, సీసాలను తీసుకున్న పోస్టేజి వుచితం.) దొరకు చోటు :

**(Selling Agents):**
**Barrys Commercial Corporation (A.H.W.)**
**27|A Dhurumtollah Street,**
**Calcutta-13.**



## తాంబూలములకు
యాలక్కాయ,లవంగము యిప్పుడు అక్కరలేదు.

# రూచి

సుగంధ ద్రవ్య సముదాయము.
పచ్చకర్పూరం, కుంకు పువ్వు చేర్చబడినది.
అన్ని కిరాణా కొట్లలో దొరుకును.
కిళ్లీకొట్లలో వాడబడుచున్నది.
౹ సీ. రు. 3—25, పోస్టేజి అదనం.
నానాకాస్మటిక్సు, విజయవాడ—2.



## నారసింహ లేహ్యం

బంగారు చేరినది. మేహము, నిస్సారక, నిస్సత్తువను హరించి వీర్యవృద్ధిని, బలమును, రక్తవృద్ధిని కలిగించును.
20 తు డబ్బీ రు. 3—8—0.

## రోజాపుష్ప లేహ్యము

అజీర్ణం, గర్భవాతం, మలబద్ధకం హరించి చక్కగా విరేచనమును, జీర్ణశక్తిని కలిగించును. 15 తు. డబ్బీ రు.1-4-0; పోస్టేజి రు.1-1-0. మా క్యాటలాగు, కాలెండరు ఉచితం. పి. సి. ఏ. అండ్ కో, ఆయుర్వేద సమాజం, పెరిదేపి, నెల్లూరు జిల్లా.

సుగుణ అనే అక్కయ్య ఉండేది నాకు. 'ఎవరు పెట్టారో చక్కగా నమన్వయమవడేలా పెట్టా రమ్మా ఆ పేరు నీకు', అనే వారు అందరూ ఆమెను. ఇతరులెవరైనా కూడా బాధపడుతూంటే చూసి సహించ లేనంతటి సున్నిత మనస్కు రాలామె. ఎంతో ప్రేమగా మురిపెంగా చూసేది నన్ను. స్కూల్ ఫైనల్ వరకూ చదివి మానివే సిందామె, కాలేజీలో చదవటం ఇష్టంలేక. నేను స్కూల్‌ఫైనల్ పాసై కాలేజీలో చేరుతానని పట్టుపట్టాను. కాలేజీ చదువులు చదివి డాక్టరు కావాలనే కోర్కె ఉండేది నాకు. నాన్న ఒప్పుకున్నారు, కాని అమ్మ చీవాట్లు పెట్టింది. ఆరోజుల్లో ఆడవాళ్లు కాలేజీ చదువులు చదవటం అరుదుగా ఉండేది. అందుచేత లోకులు తప్పు పడతారంటూ భయ పడింది అమ్మ. కాని అక్కయ్య నన్ను ఎంతగానో సమర్థించింది. 'మన వరం ఎం. బి. బి. ఎస్. పాసై పెద్ద డాక్టరయితే మనకెంత గౌరవమో తెలుసా' అని అమ్మకు నచ్చ చెప్పింది. నేను కాలేజీలో చేరాను.

ఆ సంవత్సరమే అక్కయ్యకు పెళ్లయింది. బావ పెద్ద డాక్టరు. ఏదో పల్లెటూళ్లో నర్సింగ్ హోం ఉంది. అయినా దమ్మిడీ కట్నం కోరలేదు. నేనెంతో సంతోషించాను. ఆమె మంచితనానికి దేవుడిచ్చిన కానుక అనుకున్నాను. అక్కయ్య అదృష్టాన్ని అందరూ కొనియాడారు. మొదటి రోజుల్లోనే బావ ఎంత మంచివారో తెలిసింది.

తను డాక్టరయింది డబ్బు కోసం కాదని, ప్రజాసేవ కోసమని, అందుకే పల్లెటూళ్లో నర్సింగ్‌హోం పెట్టానని — పట్నాలకుపోయే స్తోమతు లేక వైద్య సదుపాయాలు లోపించి బాధ పడే పల్లె ప్రజలూ, బీద రైతులూ, పడే బాధలు తనవలన కొంత వరకైనా తీరితే తనకు ఆనందమని అనే వారు ఆయన.

నేను మెడిసిన్ చదవాలనుకొంటున్నానని విని ఎంతో సంతోష పడ్డారు. నేను కూడా డాక్టరునయినతర్వాత తనలానే ఏ పల్లెటూరిలోనో హాస్పిటల్ పెడితే ఎంతో బావుంటుందని— ప్రసూతి సౌకర్యాలు లేక అసువులు బాసే అనేక అబలల ప్రాణాలు నావల్ల రక్షింప బడే అవకాశం ఉంటుందని అన్నారు...."

గత స్మృతుల జ్ఞాపకాలతో ఆమె కనులు మిల మిల లాడేయి. ఒక్క క్షణం ఆగి బరువుగా నిట్టూర్చింది, వరలక్ష్మి. రవి ఆమెవంక చూడ లేక ఆమె చెప్పే విషయమేమిటో అర్థం కాక, మౌనంగా వింటు న్నాడు. తిరిగి చెప్పసాగింది వరలక్ష్మి.

"......అంతటి విశాల భావాలు గల వ్యక్తి అక్కకు భర్తగా లభించినందుకు ఆమె అదృష్టానికెంతగానో సంబరపడ్డాను. సుగుణ అక్కయ్య కూడా ఎంతో మురిసి పోయింది, తనకు లభించిన పెన్నిధిని చూసి. అన్యుత మన స్కారాలైన అక్కకు అటువంటి ఉదార పురుషుని భర్తగా నిర్ణయించిన దేవుడెంత మంచి వాడో అనుకొన్నా. ఆమాటే అందరితోనూ అన్నాను కూడా.

కాని వారి కలయికకు ఆ దేవుడే ఈర్ష్య పడ్డాడు. అటువంటి మంచి మనసులను ఏకంచేసి వారికి అమరూపమయిన ఆనందాన్ని అందించి— చివరకు తానే వారి సంతోషాన్ని చూసి ఓర్వలేక పోయాడు భగవంతుడు. అదంతా ...అదంతా.... నామూలంగానే జరిగిపోయింది... నా చేతులారా అక్క జీవితంలో నిప్పు పోశాను. ...ఆరోజు..ఆరోజు..." అప్పటి వరకూ దుఃఖాన్ని బిగబట్టుకొని ఒక్కోమాట అంటూన్న వరలక్ష్మి ఇహ శోకాన్ని ఆపుకోలేక పోయింది. బావురు మని ఏడ్చింది-'ఆరోజు' సంఘటన జ్ఞాపకం రావటంతో.

రవి మనస్సు అల్లకల్లోలమయిపోయింది. తను అడిగినదానికీ, ఆమె చెప్పలేక, చెబుతూన్న ఆ విషయాలకూ ఏమి సమన్వయమో అర్థ మయింది కాదు. తల్లివైపు ఓ మారు చూశాడు. పైట చెంగులో మొహం దాచుకొని వెక్కి వెక్కి ఏడుస్తూం దామె.

"అమ్మా!" అంటూ ఆమె దగ్గరకు నడిచి మొహం మీద ఉన్న ఆమె చేతులను విడదీశాడు.

"అమ్మా ఏమిటమ్మా ఇదంతా?" బొంగురు పోయిన గొంతుతో అన్నాడు రవి.

పైట చెంగుతో కళ్ళు వత్తుకొంది వరలక్ష్మి. దుఃఖాన్ని ఆపుకుంటూ వెక్కుతూ ఉండి పోయింది కొన్ని క్షణాలు.

"లేదు నాయనా, గతించిన ఘటనలు జ్ఞప్తికి వచ్చి దుఃఖం ఆగింది కాదు. ఇదంతా నీకర్థం కాదు నాయనా, చివరి వరకూ వింటే గాని. అలా కూచొని అంతా విను" అంది ఆమె గొంతు సరిచేసుకొంటూ.

రవి మరేం అనకుండా ప్రక్కనే ఉన్న ఓ సోఫాలో కూర్చున్నాడు. అరచేతుల్లో చెంపలు ఆనించి నేల వంకచూస్తూ ఆమె చెప్పబోయే దాని కొరకు నిరీక్షించ సాగాడు.

తిరిగి మొదలు పెట్టింది వరలక్ష్మి.

• • •

"ఆరోజున — సాయంత్రం 4 గంటలయి ఉంటుంది. సుగుణ అక్కయ్య, బావగారు పెరటిలో జాజిపందిరి ప్రక్క పేముకుర్చీల్లో చెట్ల నీడలో కూచొని కబుర్లు చెప్పుకుం టున్నారు. అప్పటికి సంక్రాంతి వెళ్లి రెండు రోజులే అయింది. ఈ సారి తనతో కూడా అక్కయ్యను పంపివేయమంటూన్నారు బావగారు.

నేను కాఫీ ట్రే తీసుకొని వాళ్ళ దగ్గరకు బయల్దేరాను. క్రొత్తగా ఏర్పడబోయే కాపురం గురించి తలుచుకొంటూ కాబోలు కిల కిల నవ్వు కొంటున్నారు వాళ్ళిద్దరూ.

శీతకాలం నీరెండ జాజిపందిరి గుండా వాలుగా వాళ్ళ మొహాల మీదపడి వింతగా నీడల్ని కదుపుతూంది. వాళ్ళ ఆనందం చూసి ముచ్చట పడుతూ కాసేపు దూరంగా నిలబడి పోయాను.



మహాకాళేశ్వరాలయం
(ఉజ్జయిని—ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటి)
ఫోటో—జగన్నాథదాస్ గోవిందదాస్
(మద్రాసు—3)

నేను దగ్గరకు వెళ్లినా వాళ్ళు గమనించ లేదు. ఏవో కబుర్లు చెప్పుకొంటూ ఒకరి మొహంలోనికి మరొకరు చూసుకొంటూన్నారు.

నేను నవ్వుతూ, ఎదురెదురుగా కూర్చొని ఉన్న వాళ్ల మొహాల మధ్య చేతులుంచి చప్పట్లు చరిచాను — "ఏమండోయ్, మాట లిక చాలించి కాస్త ఇటు తిరుగుతారూ!"— అంటూ.

ఇద్దరూ ఉలిక్కిపడ్డారు. అక్కయ్య సిగ్గు పడి ముడుచుకు పోయింది తల దించుకొని.

"ఇదిగో కాస్త ఈ కాఫీ, టిఫిన్ సేవించా రంటే నే వెళ్లిపోతాను. ఆతర్వాత ఇంకా హుషారుగా కబుర్లు చెప్పుకోవచ్చు" అన్నాను నవ్వుతూ వాళ్లకు టిఫిన్ అందించి.

"పోనే నీవు మరీను" అంది అక్కయ్య సిగ్గుగా.

"మేం ఏదో చెప్పను కొంటున్నామని 'జెలస్' అయే బదులు కావాలంటే నీవు కూర్చో వచ్చుగా" అన్నారు బావగారు నవ్వుతూ.

ముగ్గురం కబుర్లు చెప్పు కుంటూ, టిఫిన్ కాఫీలు పూర్తి చేశాం.

" అయితే బావగారూ! మీరు రేపు వెళ్లి పోవటం ఖాయమేనా" అన్నా.

" అవును లక్ష్మి. నేను వచ్చి అప్పుడే అయిదు రోజులయింది. అవతల నర్సింగ్‌హోంలో ఎంత మంది బాధపడుతూంటారో? హాస్పిటల్లో ఇన్నాళ్ళు డాక్టరు లేకుంటే ఎట్లా చెప్పు? మన ఆనందం

కోసమే చూసుకొంటే ప్రజల కష్టసుఖాలో'' అన్నారు బావగారు.

"నిజమే బావా మీరు చెప్పింది'' అన్నా నేను. "అయితే ఈ సారి అక్కయ్యను తీసుకెళ్లి పోతారన్నమాట.''

" మీఅక్కయ్యనే అడుగు ఏమంటుందో.'' బావగారు నవ్వుతూ సుగుణవైపు చూశారు.

సుగుణ మాట్లాడలేదు. మౌనంగా తలదించు కొంది.

"ఇంకేం మాట్లాడుతుంది, అక్కయ్య ? ఇప్పుడు నా అక్కయ్య అయితే గదా? పెళ్లయిన దగ్గిర నుండీ బావగారి మనిషయిపోయింది'' అంటూ నవ్వా నేను.

బావగారు పక పక నవ్వారు. అక్కయ్య ఇంకొంచెం ముడుచుకు పోయింది కుర్చీలో.

"సరే అయితే ఓ పని చేయండి. మీ వెంట నన్ను కూడా తీసుకుపొండి. లేక పోతే చాలా ప్రమాదం'' అన్నా నవ్వుతూనే.

"ఏమిటి?'' అర్థం కానట్టు రెట్టించారు. అక్కయ్యకూడా నాముహంలోకి చూసింది.

" ప్రమాదమే మరి. ఎందుకంటే అక్కడ మీరిద్దరేగా ఉండేది. ఇలా ఒకరిముఖా లొకరు చూసుకొంటూ తిండీతిప్పలూ మరిచిపోయి

# కళంక శోభ

ఊహాలోకాల్లో పడిపోతే ఎలా? అందుకని నేను కూడా ఉంటే అన్నీ జ్ఞాపకం చేస్తూ ఉంటాను.'' ఆపలేక ఆపలేక ఆయాస పడుతూ అన్నాను నవ్వుతూ.


"పోనే కొంటె పిల్లా,'' అంటూ కొట్ట బోయింది. నేను ప్రక్కకు తప్పుకున్నాను.

బావగారు పకపక నవ్వుతూఉన్నారు.అక్కయ్యకు ఉక్రోషం ఆగింది కాదు.

"నువ్వు ఇక్కణ్ణుంచి పోవే అసలు'' అంటూ నన్ను తిరిగి కొట్టబోయింది. నేను పరు గెత్తాను. అక్కయ్య నన్ను తరుము సాగింది.

పెరటిలో కొబ్బరి చెట్లు ఉన్నాయి. వాటి మధ్య ఇటూ అటూ పరుగెత్తుతూ అక్కయ్యను ఏడిపించసాగాను నవ్వుతూ. ఒక చెట్టుకు ఇటు వైపు నే ఉన్నా. అటు అక్క ఉంది. చెట్టు పట్టుకొని ఊగుతూ పక పక నవ్వుతూఉన్నాను నేను. అక్కయ్య నావైపు రాబోతూంది.

ఇంతలో "అబ్బా'' అని కేక పెట్టి నిలుచున్న పాటున నేల కూలింది అక్కయ్య తల మీద




చెయ్యి ఉంచుకొని. అక్కయ్యతో పాటే, ఆమె తలపై పడిన పెద్ద కొబ్బరికాయ క్రింద పడింది. ఏం జరిగిందో అర్థమయ్యే సరికి నా గుండెలు బేజారెత్తాయి. నవ్వుల సరదాలో మేం చూడనేలేదు. చెట్టు మీద ముదిరి పోయి ఉన్న గెలలో నుంచి పెద్ద కాయ ఒకటి తెగి అక్కయ్య నెత్తిన పడింది, నే ఊపిన ఊపుకు.

బావగారు కంగారుగా అక్కడకు పరుగెత్తుకు వచ్చారు. అక్కయ్య అచేతనంగా నేలమీద పడి ఉంది. ఆమె తలనుండి బొటబొట రక్తం కారుతూంది. నాకు కాళ్ళూ చేతులూ ఆడలేదు. రక్తం చూడగానే నాకళ్ళు పచ్చ పడ్డాయి. ఆకాయ నావల్లనే ఆమె నెత్తిన రాలిందని తలుచుకోగానే నాగుండె దడదడ లాడింది.

బావగారు ఆమెను చేతుల మీద ఎత్తుకొని ఇంటి లోనికి తీసుకొని వెళ్ళుతున్నారు. నేను యాంత్రికంగా వెంట నడిచాను. అమ్మ, నాన్న గాభరాగా ఎదురు వచ్చారు — 'ఏమి' టని. అక్కయ్యను మంచంమీద పరుండబెట్టి రక్తం అగటానికి ప్రథమ చికిత్స చేశారు బావగారు. ఆయనఎంతడాక్టరయినా సమయానికేమందులూ సరికరాలూ లేక పోవటం వల్ల హాస్పిటల్‌కు తీసుకు పోవాల్సి వచ్చింది.

టాక్సీలో హాస్పిటల్‌కు తీసుకు వెళ్లాం. దారి పొడుగునా అమ్మనన్ను తిడుతూనే ఉంది. నావల్లనే అంత పని జరిగిందనీ, నేను అక్కడకు వెళ్లకుండా ఉంటే, ఆమెను నవ్వించ కుండా ఉంటే అలా జరిగేది కాదనీ — ఏమేమో తిట్టింది.

బావగారు ఆమెకు నచ్చచెబుతూనే ఉన్నారు- ఆకాయ నావల్ల పడలేదనీ, ముదిరి పోవటం వల్ల జారిపడిందనీ — సర్ది చెప్పారు నాన్నకు, అమ్మకు.

హాస్పిటల్లో స్పెషల్ వార్డులో చేర్పించాం అక్కను. రాత్రంతా ఆమెకు ఒంటిమీద స్పృహలేదు. ఒళ్ళు మరిగి పోతూంది జ్వరంతో. బావగారు కూడా ఆమె ప్రక్కనే దిగులుగా కూర్చున్నారు. ఆ రాత్రంతా మా అందరికీ తిండీ, నిద్రా దూరమయ్యాయి. అక్కయ్యకు ఇంకేం ప్రమాదించ కూడదనీ, స్పృహరావాలనీ ఆరాత్రంతా దేవుళ్ళను ప్రార్థిస్తూనే ఉన్నా — ఏమైనా జరిగితే మరింత నిందకు నేను గురి కావలసి వస్తుందని. బావగారూ, డ్యూటీ డాక్టరూ, నర్సూ ఏవేవో ఇంజక్షన్లు ఎక్కిస్తూనే ఉన్నారు. "అక్కా నన్ను క్షమించు'' అని ఏ వెయ్యి సార్లో అనుకున్నా.

తెల్ల వారింది. నేను అక్కయ్య మంచం ప్రక్కనే కూచొని ఉన్నా నిద్రలేకుండా. అమ్మ, నాన్నకు అప్పుడే చిన్న నిద్ర పట్టింది. బావ డాక్టరు దగ్గరకు వెళ్లారు.

అక్కయ్య కదిలింది. నాప్రాణం లేచి వచ్చింది.

"అక్కా'' అన్నా ఆమె చెవిదగ్గర నెమ్మదిగా.

"ఊ.'' బరువుగా మూలిగింది.

"బాధగా ఉందా అక్కా?" తిరిగి అన్నా.

"ఊఁ" అంటూ అటూ ఇటూ కదిలి నెమ్మదిగా కళ్ళు తెరచి రెప్పలు టాటెంచింది.

"చీకటి పడిందా వరం!" అంది నెమ్మదిగా.

"లేదక్కా. ఇప్పుడు ఉదయం. నిన్న రాత్రంతా నీకు స్పృహలేదు. ఇప్పుడే కళ్ళు తెరిచావు" అన్నా మెల్లిగా.

"ఉదయమా! అయితే ఈ గదంతా ఇంత చీకటిగా ఉందేమే? దీనిలోనికి వెలుతురు రావటం లేదా? ఇంత కటిక చీకట్లో ఎలా కూర్చున్నావు నువ్వు" అంది కంగారుగా.

నాకు మతి పోయినట్టయింది. అక్కయ్య అలా ఎందుకంటూందో అర్థం కాలేదు.

"లేదక్కయ్యా. ఇది పట్ట పగలు. గది నిండా వెలుతురే. అదిగో ఆకిటికీలోంచి సూర్య కిరణాలు కూడా లోపల పడుతూన్నాయి. చూడు" అన్నాను సందేహంగా.

"ఆ!" ఒక్క సారి అదిరి పడి కేక పెట్టింది అక్క. ఆకేకకు అమ్మా నాన్నా లేచి దగ్గరకు వచ్చారు ఏమైందంటూ.

అక్కయ్య కీచుగా గాభరాగా అంటూంది— "వరం! ఏమిటే ఇలా ఉంది! నేను వెలుతురులో ఉన్నానా? ఏమీ కనిపించటం లేదే? నువ్వెక్కడున్నావు అసలు?" కంగారుగా ఒక చెయ్యి మంచం మీద ఆన్చి, లేవబోతూ మరో చేత్తో గాలిలో తడుముతూంది నాకోసం. అమ్మా నాన్నా అర్థం కాక చూస్తున్నారు.

నేను అక్కయ్య బుజాలు పట్టుకొని వెనక్కు పడుకోబెట్టాను. "లేవకక్కయ్యా. నేనిక్కడే ఉన్నా. ఇదిగో అమ్మా నాన్నా కూడా ఇక్కడే ఉన్నారు. నీ ప్రక్కనే" అన్నా పొంగి వస్తూన్న దుఃఖం ఆపుకొంటూ.

"ఆ! అంతా ఇక్కడే ఉన్నారా.... అమ్మ, నాన్న నువ్వూ... ఏరీ నాకెవ్వరూ కనిపించరేం.... నాకేం కనిపించటంలేదేమే వరం?....అంతా చీకటిగా ఉందేం?" గాభరాగా అంది అక్కయ్య.

అప్పటి వరకూ అక్కయ్య అలా అంటూందేమా అని అయోమయంగా ఉంది. ఈ సారి అర్థమయిపోయింది ఆమె స్థితి. ఆమెకు కళ్ళు పోయాయి.

"అక్కా!" అంటూ ఆమెను కౌగలించుకొని గుండెలమీద తల ఉంచి ఏడుస్తూ ఉండి పోయా.

"తల్లీ ఇదేం ఖర్మే సుగుణా నీకు" అంటూ రోదిస్తూంది అమ్మ, అక్కయ్య తలమీద చేతులుంచి.

"అమ్మా నాకళ్ళు పోయాయే..... నేను గ్రుడ్డిదాన్నయి పోయానే... ప్రపంచ మంతా చీకటేనే నాకు... ఎందుకమ్మా ఇంక నాకీ బ్రతుకు...చచ్చిపోయి ఉంటే బావుండేది గదమ్మా నేను" అంటూ బావురుమంది అక్క.

ఇంతలో బావ డాక్టరు గారితో అక్కడికి వచ్చారు కంగారుగా—"ఏమిటట్టే" అంటూ.

"బావా అక్కకు కళ్ళు కనిపించటం లేదట" అనేసి పైటచెంగు నోటిలో కుక్కుకుని ఉండిపోయా, పొర్లి వస్తున్న దుఃఖంతో.

"సుగుణా...నిజమా సుగుణా" అంటూ అక్క మంచం దగ్గరకు ఒక్క ఉదుటున గెంతి ఆమె బుజాలు పట్టుకొని కళ్ళల్లోకి చూస్తూ ఉండి పోయారు బావ.

ఆ డాక్టరు గారు ముందుకు వచ్చారు. బావ బుజం పట్టుకొని ప్రక్కకు తీస్తూ, "డాక్టర్! మీరు కూడా ఇలా ఇదయిపోతారేమండీ డాక్టరయి ఉండి కూడా. ప్లీజ్, కంగారు పడకండి. లెటస్ ఎగ్జామిన్ ది కేస్" అంటూ బావ గారిని సముదాయించారా డాక్టరు గారు.

ఆతర్వాత డాక్టరు గారూ బావగారూ కలిసి అక్కయ్య నెన్నో ప్రశ్నలు వేశారు— అసలు పూర్తిగా కనిపించటం లేదా, లేక మసకగా ఉందా?... నల్లగా ఉందా లేక ఏమయినా రంగులుగా కన్పిస్తూందా?— ఇటువంటి ప్రశ్నలెన్నో అడిగారు. తనకు అంతా నల్లగా చీకటి తప్ప మరేం కనిపించ లేదని చెప్పింది అక్కయ్య.

కాసేపు ఆ డాక్టరూ, బావా చర్చించుకొని, ఎవరైనా 'ఆప్తాల్మిస్టు'(కంటివైద్యుడు) చేత పరీక్షించటం మంచిదని తేల్చారు. తలకు తగిలిన గాయం వలన షాక్‌తో దృష్టి పోయి ఉంటుందని నిర్ణయించుకొన్నారు.

ఆరోజే పట్నంలో పేరుపొందిన కంటి వైద్యుని తీసుకు వచ్చారు. ఆకంటి వైద్యుడు పరీక్ష చేసి అప్పటి కప్పుడే ఏం నిర్ణయించటం సాధ్య పడదనీ, తలకు తగిలిన గాయం నయమైన తర్వాత క్షుణ్ణంగా పరిశీలించాలనీ చెప్పారు. అటు పిమ్మట అమ్మ నన్ను తిట్టిన తిట్లకు అంతేలేదు. బావ, అక్క — అమ్మకు నచ్చ చెబుతూఉండే వారు.

"అక్కా, ఎంత పని జరిగి పోయిందక్కా నామూలంగా. ఎంత ఘోరమైన అన్యాయం చేశానక్కా నీకు.. ఎంత ప్రేమగా చూసే దానివి నన్ను. ఎంత లాలించే దానివి. అందుకు నేనిచ్చిన ప్రతిఫలం ఇదా నీకు ... ఎంత మంచి దానివి, నీకు ఎంత అన్యాయం జరిగి పోయింది? నీకు బదులు ఆభగవంతుడు నాకళ్ళు తీసేసి ఉంటే ఎంతబావుండేదక్కా? పాపిష్టి దాన్ని" అంటూ ఎంతగానో విలపించాను. క్షణక్షణానికీ నావల్ల జరిగిన పని ఘోరాతిఘోరంగా కనిపించ సాగింది.

చేతులతో తడిమి నాతల నిమిరిందిఅక్కయ్య కన్నీరు కారుస్తూ.

"ఊరుకో చెల్లీ ఊరుకో. నువ్వు చేసిన తప్పేమీ లేదమ్మా ఇందులో. నావిధి వ్రాత అలా ఉంది. అలా జరిగింది అంతే... ఇందులో

ఆంధ్రప్రభ
సచిత్ర వారపత్రిక
తప్పక చదవండి




ఎగ్జిమాకు
మొటిమలకు
కోతలకు
గాయములకు
బొబ్బలకు
జర్మెక్స్




లిటిల్స్
ఓరియంటల్ బాం అండ్
ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్
మద్రాసు—2.

నువ్వు నిమిత్త మాత్రురాలవు. ఆకాయ అలా జారిపడి నాకనులు పోవాలని దైవనిర్ణయంలా ఉంది. అందుకు భగవంతుడు ఉపయోగించిన సాధనానివి నువ్వు. నీవలన కాకపోతే ఏ కాకి వలనో అయినా అది అలా నానెత్తిన పడి ఉండేది.... అంతేనమ్మా నరం. నువ్వు నాగు రించి ఏమీ బాధ పడకు'' అంది సానునయంగా అక్క.

'భగవాన్! ఈ అమృతమూర్తికా ఇంత కష్టం పెట్టావ్? ఇంత మంచి మనస్కురాలికా ఇంత అన్యాయం చేశావ్? నావల్లనే తన కనులు పోయాయని తెలిసీకూడా అది నాతప్పు కాదని సముదాయిస్తూంది.. ఏమిటయ్యా ఆమె చేసిన అపరాధం ?.. ఒకరికి ఏనాడూ ఉపకారమే తప్ప అపకారం తలపెట్టనయినా లేదే,అటువంటి నవనీత మనస్కురాలికా ఇంత శిక్ష వేశావ్?' అని ఎంతగానో భగవంతుని నిందించాను.

దినాలు గడిచాయి. అక్క తలకైన గాయం నెమ్మదించింది. అన్ని రోజులూ ఆమె ప్రక్కనే అహర్నిశలూ ఉండి ధైర్యం చెబుతూ అక్కయ్యకు కావలసిన సపర్యలన్నీ స్వయంగా చేశాను. బావగారు కూడా అక్కడే ఉండి పోయారు.

అటు నిమ్మట ఆమెను ప్రత్యేకమైన ఆప్తాలమిస్టులచే పరీక్ష చేయించటానికి మద్రాసుకు తీసుకవెళ్లాలన్నారు బావ. అందరం బయలు దేరాం.

ఆ సర్జను రకరకాల సాధనాలతో అక్క కండ్లు పరీక్షచేసి ఆపరేట్ చేయటం తప్పదనీ, ఆతర్వాత అయినా చూపు వస్తుందని గ్యారంటీగా చెప్పలేననీ అన్నాడు.

ఆపరేషన్‌కు వెళ్లే ముందు కళ్ళవెంట నీరు కారుస్తూ అక్కఅంది: "ఈ ఆపరేషన్‌లో నాప్రాణం పోతే ఎంతో బాగుంటుంది చెల్లీ. నాతో పాటు మీ అందరి ప్రాణాలకూ ఇంత కష్టం కలిగిస్తున్నాను.'' విచారంగా అంది అక్క.

"తప్పు అక్కా అలా అనకు. నేను చేసిన అన్యాయానికి నీకెంత సేవ చేసినా తీరదు. నీకు తప్పకుండా దృష్టి తిరిగి వస్తుందక్కా, భగవంతుడు దయామయుడు. నీవంటి అమృతమూర్తికి అన్యాయం చేయడు''

అన్నా ఆమె కాళ్ళమీదపడివిలపిస్తూ; అక్కయ్యకు చూపు తిరిగి రావాలని మనః పూర్వకంగా దేవుణ్ణి ప్రార్థిస్తూ గడిపాను ఆపరేషన్ జరుగుతున్నంత సేపూ.

ఆపరేషన్ పూర్తి అయింది. థియేటర్‌లో నుండి కళ్ళకు బేండేజీలతో తలకు కట్లతో బయటకు తీసుకు రాబడిన అక్కయ్యను చూసి గుండె నీరయింది. గాయాలు మాని బేండేజీలు విప్పేవరకు నెల పడుతుందనీ, ఆతర్వాత గాని ఏ విషయమూ తేలదనీ తెలిసింది.

అక్కకు తెలివి వచ్చిన తర్వాత బావను ఊరికి తిరిగి వెళ్ళి పొమ్మని బలవంతం చేసింది. అక్కడ హాస్పిటల్లో ఎందరో రోగులు డాక్టరు లేక బాధ పడుతూంటారనీ, కట్లు విప్పే రోజున రావచ్చనీ, ఈ లోపున తనకేం ఫర్వాలేదనీ ఎంతో నచ్చచెప్పింది. బావ అయిష్టంగానే ప్రయాణమై పోయారు. నేను, అమ్మ, నాన్న అక్కడ ఉండిపోయాం.

ఆనెల్లాళ్ళూ మా అందరికన్నా అక్కే ఎంతో ధైర్యంగా ఉంది. కాని నామనస్సు మనస్సులో లేదు. ఆ నెల్లాళ్ళలోనూ ఒక్కసారి మాత్రం లావుంది అక్కదిగులుగా ఉంది. "నాకు చూపు తిరిగి వస్తుందంటావా నరం?'' అని కళ్ళ నీళ్ళు పెట్టుకొంది.

"తప్పకుండా వస్తుందక్కా. నువ్వేం దిగులు పడకు'' అన్నా దుఃఖం ఆపుకొంటూ.

"పిచ్చి పిల్లా, నన్ను దిగులు పడవద్దని, నీవు దిగులు పడతావేం'' అంది శుష్కంగా నవ్వుతూ.

కట్లు విప్పే రోజు రానే వచ్చింది. బావగారు కూడా వచ్చారు. అక్కయ్యను థియేటర్‌లోనికి తీసుకు వెళ్ళారు. మేము ఆ సమయంలో పడిన ఆత్రుత అంతా ఇంతా కాదు.

కాసేపటికి డాక్టరు గారూ, బావగారూ బయటకు వచ్చారు దిగులుగా. "ఆయామ్ వెరిసారీ డాక్టర్. ఎక్స్క్యూజ్ మీ'' అన్నా డా డాక్టరు బావచేతులు పట్టుకొని. అప్పటికి బావమొహంలో ప్రపంచంలోని దిగులంతా గూడుకట్టు కొన్నట్టుంది.

నేను గబా గబా గదిలోనికి పరుగెత్తాను. అక్కయ్య బావురుమంది. "అమ్మా, నేను గ్రుడ్డి దాన్నయి పోయానమ్మా. శాశ్వతంగా అంధురాలనయి పోయాను. బ్రతుకంతా అంధకారమే నాకింక'' అంటూ అమ్మను కావలించు కొని విలపించింది అక్క.

నేను అక్కయ్య కాళ్ళ మీద వాలి పోయాను. "నన్ను క్షమించక్కా. పాపమంతా నాదక్కా. నే చేసిన పాపిష్టి పనికి నిదర్శనంగా జీవితాంతం నీవు శిక్షను అనుభవించాలే'' అని ఎంతో నాపోయాను.

అమ్మ నన్ను తిట్టడం మొదలు పెట్టింది— "ఈ పాపిష్టి దాని వల్లనే తల్లీ నీజీవితం నికృష్టమయి పోయింది'' అని.

అంత బాధలోనూ అక్కయ్య అమ్మను గదిమింది. "ఈసారి దాన్ని అలా మళ్ళీ అన్నావంటే చచ్చి పోతానమ్మా. మాటిమాటికీ దాన్నంటావేం, దాని తప్పేమీ లేదంటూంటే? అదేం చేయాలని చేసిందా? నీవల్లేగాని అలా జరిగి ఉంటే ఏంచేసే దానివో ఆలోచించు'' అంది.

"అక్కా నీవు దేవతవక్కా. నీలో ఇంతమంచి తనం ఎందుకక్కా? నన్ను కొట్టు. చంపు. నాకళ్ళు కూడా ఊడబెరుకు'' అన్నా పిచ్చిగా అరుస్తూ.

"తప్పు నరం తప్పు అలా అనకు'' అంది నన్ను కావలించుకొని.

ఆమె శాంత వచనాలు విన్న నామనస్సు

(తరువాయి 49వ పేజీలో)


నాకాన్

వేటినుండి ఉబ్బసవు వ్యాధితో బాధపడునవసరంలేదు. ఈవ్యాధి నిర్మూలనకుగాను 30 సం.ల పరిశోధనా ఫలితముగా లభ్యపరచుకొనబడి పరమహంస క్రియలగు మూలికలతో తయారైన ఆయుర్వేదవుషధం. ఎంత మొండివ్యాధికైనను తక్షణమే భాధ నివారింపజేయుటయే గాక కొంత కాలము సేవించిన తిరిగి చూపెట్టదు.

8 ఔ. సీసా రు. 3—75. పోస్టేజి ప్రత్యేకము

ఇండియన్ మెడిసన్‌హౌస్.


విజయవాడ—2.

మీరు సినీకారులుగాచేరి, నెలకు మంచివరుమానం పొందవలెనన్నచో నేడే మాకు వ్రాయండి. ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషు లేక హిందీలో వ్రాయవలెను.

BOMBAY FILM SERVICE, (W.A.P.) PHAGWARA (N.R.)

హోం సినిమా ప్రొజెక్టరుకు

ఆర్డరు యివ్వండి.




ఇంటిలో అద్భుతమైన వినోదం

సాహసాలు, ప్రేమ, వగైరా దృశ్యాలు మీ ఇంట్లోనే మా ప్రొజెక్టరుతో చూడండి. టార్చిత గాని ఏసి/డిసి ఎలెక్ట్రిసిటీతోగాని పని చేయును. 35 ఎం. ఎం. ఫిలిం. ధర రు. 15. 40 ఫిలిం 4'×3' స్క్రీన్, ఇన్‌స్ట్రక్షన్సు ఉచితం పోస్టేజి రు. 4—50 వ.పై. డీలక్సు స్పెషల్ రు. 25. 60' ఫిలిం స్క్రీన్, ఇన్‌స్ట్రక్షన్సు ఉచితం. పోస్టేజి రు. 5. తృప్తిలేనిచో సొమ్ము వాపసు. స్టాకు మితంగాఉన్నది. నేడే ఆర్డరివ్వండి.

Hollywood Cinema Corpn. (Regd.), (APW), 2194, Kalyanpura, Delhi-6.

# కళంక శోభ

(19వ పేజీ తరువాయి)

మరింత గాయపడింది. ఆమంచితనం ముందు నావల్ల జరిగిన పని మరింత రాక్షసంగా కనిపించ సాగింది. ఆమె అలా బాధపడుతూంటే చూస్తూ జీవించటం కన్న ఆత్మహత్య చేసుకు చచ్చిపోవటం మంచి దనిపించింది. కాని ఆపని చేయలేక పోయాను. ఎందుకంటే తనవలన నేను ఆత్మహత్య చేసుకొన్నానంటే ఆమె అసలు సహించ లేదు. ఆమెకు నేను చేసిన అన్యాయానికి పరిహారం అది కాదు — 'జీవితాంతం ఆమెకు బానిసలా ఉండి, కాయకష్టంలా సహాయంచేసి ఆసరాగా ఉండాలి. ఆమెజీవితానికి నేను నేత్రాల్లా పనిచేయాలి' అని నిశ్చయించు కొన్నాను.

• • •

విచార వదనాలతో తిరిగి వచ్చాం. అప్పటి నుండి నేనే ఆమెకు అన్ని విధాలా సహాయం చేస్తూ, ఆమెచే అన్ని పనులూ నిర్వర్తింప చేస్తూ సహాయకారిగా ఉండటం మొదలు పెట్టాను. తిరిగి వచ్చిన రోజునే బావగారితో అక్కయ్య అంది:

"మీరింక నాగురించి బాధపడి ఏం ప్రయోజనం? వెళ్ళండి. అక్కడ మీరాక కోసం ఎంతో మంది రోగులు కళ్లల్లో ప్రాణాలు పెట్టుకొని ఎదురు చూస్తూ ఉంటారు. మీ చల్లని హస్త స్పర్శకోసం అనుక్షణం ఎదురు చూస్తూ ఉంటారు. మీరిలా నా గురించి దిగులు పెట్టుకోకండి. వెళ్లండి. నన్నుమరిచిపొండి. నేను లేననుకోండి. నేను లేని క్రితం ఎలా ఉండే వారో అలాగే ఉండండి" తడబడుతూ అని అక్కడ నుండి గబగబ నడిచి వెళ్ళబోయి కుర్చీకి తగిలి తూలి పడబోయింది.

"సుగుణా, ఎంతమాటన్నావు సుగుణా' అంటూ గమ్మున ఆమెను పట్టుకొని అక్కున జేర్చుకున్నారు బావగారు.

అక్కయ్య దుఃఖం ఆపుకుంటూ కళ్ళనీళ్ళు కారుస్తూంది.

"నేను అంత నీచప్రవృత్తి గల వాడినను కొన్నావా సుగుణా. అలా ఎప్పటికీ జరగదు. ఏమైనా సరే నువ్వు నాదానివే. కొన్నాళ్ళు గడిచిన తర్వాత పరిస్థితులు చక్కబడ్డాక నిన్ను తప్పకుండా తీసుకు వెళతా.... నాకు నువ్వు కావాలి సుగుణా... నీ సుగుణాలు కావాలి. అమృతం లాంటి నీమనస్సు కావాలి. అవిచాలు. అవి ఉన్నాయి. అంతేచాలు" అన్నారు బావగారు.

ఆయన ఉదార మనస్సుకు లోలోనే జోహారు లర్పించాను నేను.

• • •

బావ వెళ్లి పోయిన తర్వాత తిరిగి వస్తారో రారో అని, కూతురి జీవితం ఏమై పోతుందో నని ఎంతో దిగులుపడింది అమ్మ. కాని, నాకు ధైర్యమే; బావ తప్పక అక్కయ్యను తీసుకువెళతారని. అక్కయ్య బలవంతంమీద తిరిగి కాలేజికి వెళ్ళటం మొదలు పెట్టా. "నాగురించి నీచదువు మానవద్దు వరం. నువ్వు చదవాలి. పెద్ద డాక్టరువు కావాలి. నావంటి అంధుల కెందరికో కాంతిని ప్రసాదించేంత నేర్పరివి కావాలి. వెళ్ళు. కాలేజీలో చదువు" అని ఎంతో బలవంతం చేసింది. ఇంటిదగ్గరున్నంత సేపూ అక్కయ్యతోనే గడిపేదాన్ని. ఆమె దుఃఖాన్ని పోగొట్టటానికి ప్రయత్నించే దాన్ని.

అన్నట్టుగానే మరి కొద్ది రోజులకు బావ వచ్చారు, అక్కయ్యను తీసుకు వెళ్ళటానికి. మా నాన్న గారు ఎంతో సంతోషించారు. "చెయ్యెత్తి నమస్కరించవలసిన వ్యక్తివి బాబూ నువ్వు. అమ్మాయి జీవితం ఏమై పోతుందో అని బాధపడ్డాం. ఇక ఎలాచూసినా నీదేభారం" అన్నారు నాన్న గారు విచారంగా.

"మామగారూ, మీరు మరేం దిగులుపడకండి. నేను డాక్టర్ని. మొదటి నుండీ మనుష్యుల బాధలు, అవయవ లోపాలు చూస్తూ, వారి బాధలకు మనః పూర్వకంగా సానుభూతి చూపటం నేర్చు కొన్నాను. అది నావిధి కూడా. సుగుణ బ్రతుకు నాలోని మానవత్వాని కోపెద్ద పరీక్ష. ఈ పరీక్షలో నేను విజయం పొందాలనే భగవంతుని ప్రార్థిస్తున్నా. అంధకార మయమైన సుగుణ జీవితానికి నేను వెలుగు కాగలిగితే నాజీవితం సఫలమవుతుంది" అన్నారు బరువుగా నిట్టూరుస్తూ బావగారు.

అక్కయ్య కూడా నేను వస్తానని ఎంతో పట్టుపట్టాను. నే దగ్గరఉండి ఆమెకు కావలసిన వన్నీ చూస్తానన్నా. కాని ఆమె ఒప్పుకోంది కాదు. నన్ను చదివి డాక్టరు కమ్మని కర్తవ్యాన్ని గుర్తు చేసింది. అప్పుడు నేను నిశ్చయించు కొన్నా— ఏనాటికైనా నేను పెద్ద కంటి డాక్టరునై నేత్ర వైద్యం అంతు తేల్చుకొని అక్కయ్యకు కన్నులు రప్పించటానికి ప్రయత్నించాలని.

• • •

ఆతర్వాత అప్పుడప్పుడూ మేము వెళ్ళి అక్కను చూసి వస్తూ ఉండే వాళ్ళం. బావ అక్క కోసం ప్రత్యేకంగా ఇద్దరు నర్సులను నియమించారు—డ్యూటీల ప్రకారం ఇరవై నాలుగు గంటలూ ఆమె ప్రక్కనే ఉండేలా.

అక్కయ్య బావ మంచితనాన్ని గురించి ఎంతో చెప్పేది. తననెంతో ఆదరంగా చూస్తున్నారనీ, అంతా సాఫీగానే జరుగుతూందనీ, కన్నులు లేవనే బాధ తప్ప మరే విధమైన దిగులూ లేదనీ అనేది అక్కయ్య. ఆయనే స్వయంగా కాఫీ టిఫిన్లూ, భోజనం వగైరాలు తినిపించే వారట. హాస్పిటల్ పని కాగానే ఇంటికి వచ్చి ఆమెతోనే సరదాగా గడిపేవారట. ఇతర సమయాల్లో రేడియో వింటూనో, లేక నర్సుతోనో గడిపేదట.

> మౌనం వహించు; లేదంటావా మౌనం ద్వారా చెప్పగలిగే దాని కన్న ఉత్తమమైనది ఏమైనా ఉంటే మాట్లాడు.
>
> —జర్మన్ సామెత

> అసలంటూ మాట్లాడవలసి వస్తే సుస్పష్టంగా మాట్లాడు; ప్రతి మాటను ఆచి తూచి అను.
>
> —ఒ. తల్లియు. హోమ్స్

మరోసారి నేను అక్కయ్యను చూడటానికి వెళ్లేటప్పటికి ఆమె రకరకాల వాద్యాల మీద సంగీత సాధన చేస్తూంది. వీణ,ఫిడేలు, హార్మోని మీద ఎంతో చక్కగా వాయిస్తూంది. ఒంటరిగా కూర్చొని విసుగు లేకుండా గంటల తరబడి వికాసంగా గడపటానికి ఉపయోగిస్తవని, ప్రత్యేకమైన వ్యక్తుల ద్వారా నేర్పిస్తున్నారట బావగారు. జీవితాన్ని ఆనందంగా గడపటానికి ఆమె పడేబాధలు చూసి నాకు గుండె నీరయింది. నామూలానేగదా ఆమె అన్ని ఆనందాలకూ దూరమయింది అన్న బాధ నన్ను అనుక్షణమూ వేధిస్తూ ఉండేది.

నెలలు గడుస్తున్నాయి. నేను ఇంటర్ సెకండియర్ లోనికి వచ్చాను. ఒక రోజున వచ్చిన ఉత్తరం చూసి అందరం ఉప్పొంగి పోయాం. అక్కయ్యకు నెలలు. అందరం అక్కయ్యను చూడటానికి బయల్దేరాం. ఎన్ని నెలల తర్వాతో అక్కయ్య ముఖంలో ఆనందపు ఛాయలు కనిపించాయి. తొలిచూలు గర్భిణిస్త్రీకి జరుపవలసిన ముచ్చటలన్నీ జరిపించాం. పుట్టబోయే సంతానాన్ని గురించి ఎంతో ఆసక్తిగా మాట్లాడేది. ఆమె ఆశలు తీర్చే కొడుకును ప్రసాదించి, ఆవిధంగా నైనా ఆమెకు ఆనందం ప్రసాదించమని భగవంతుణ్ణే వేడుకొన్నాం.

ఆ తర్వాత అక్క ఎంతో మారి పోయింది. రానురాను ఇతర ఇంద్రియాలే ఆమెకు కన్నులు చేసే పనులను నిర్వర్తించటానికి అలవడ్డాయి. ఆమె ఎవరి సహాయం లేకుండానే చాలా పనులు నిర్వర్తించు కోవటం నేర్చుకొంది. అటూ ఇటూ స్వంతంగా తిరగగలుగుతూంది. అడుగుల చప్పుడును బట్టి మనుష్యులను గుర్తించ గలుగుతూంది.

నెలలు నిండుతున్నాయి. తొలిచూలు గర్భిణి గనుక పురిటికి పుట్టింటికి తీసుకు రావాలని నిశ్చయించు కొన్నాం. కాని బావగారు మొదట అడ్డు చెప్పారు. ఆ ఇంటికే పరిసరాలకూ



కుర్తాళం జలపాతం ఫోటో—ఎమ్. కె. రంగస్వామి అయ్యంగార్ (మద్రాసు—18)

# కళంక శోభ

అలవాటు పడిపోయిన ఆమె తిరిగి మరో చోటికి వస్తే ఇబ్బంది పడుతుందనీ, అక్కడ వైద్య సదుపాయాలు సరిగా ఉంటవోలేవో అనీ అడ్డుచెప్పారు బావగారు. కాని అక్కయ్య సరదా పడటం వలనా, నాన్నగారి మాట కాదనలేకా ఆమెను మావెంట పంపారు—బస్తీయే గనుక వైద్య సదుపాయాలకు ఫర్వాలేదన్న ధీమాతో.

బావ అప్పుడప్పుడూ వచ్చి చూసి వెళ్ళతూండేవారు. పురుటిరోజులు రాగానే అక్కను లేడీ హాస్పిటల్‌లో చేర్చాము. ఒక రోజు తెల్లవారు ఝామున అక్క ఒక చక్కని మగ శిశువును ప్రసవించింది. అంతా సవ్యంగానే జరిగింది. బావకు టెలిగ్రాం ఇచ్చాం. ఆనందంతో ఉక్కిరిబిక్కిరవుతూ వచ్చారు బావగారు. ప్రక్కలో శిశువుతో పడుకొని ఉన్న సుగుణ ముఖంలోని సంతృప్తిని చూసి ఎంతో ఆనందించారు ఆయన.

"ఈ రోజు చాలా శుభదినం సుగుణా! మనందరి ముఖాల్లోనూ తిరిగి ఆనందం వెలిసిం దీరోజున బాబు మూలంగా. ఎంత బావున్నాడు సుగుణా బాబు. అచ్చం నీలానే ఉన్నాడు. ఆముక్కు, చిన్ని పెదాలూ అంతా నీవే" ఆనందంగా చెప్పుకు పోతున్నారు బావ.

అప్పటివరకూ కళకళలాడుతూన్న ఆమె ముఖంలో విషాదతిమిరా లలుముకోవటం నేనొక్కదాన్నే గమనించాను. గద్గదికంగా అంది అక్క: "పోనీలెండి. ఈ ఒక్క విషయంలోనైనా మీ కానందం కలిగించాను. అదే చాలు. నా జీవితం వలన మీకీ ఒక్క ఆనందం అయినా కలిగింది" అంటూ గ్రుడ్ల నీరు పెట్టుకొంది అక్క.

"ఛా. అలా అనకు సుగుణా ఏడవకు" అని ఊరడించారు బావ.

ఓ నాడు ఎవరూ ఆ గదిలో లేకుండా ఉన్నప్పుడు నాతో దిగులుగా అంది: "ఎంత దౌర్భాగ్యపు బ్రతుకయిపోయిందే నరం. కన్న కొడుకును కళ్ళారా చూసుకొనే భాగ్యం లేక పోయింది. ఒక్కసారి నా బాబును చూసుకోవటానికి ఒకేఒక్క క్షణమయినా కళ్ళుకనిపిస్తే ఎంతోబావుండేది" అంటూ ప్రక్కలోని పసికందును గుండెలకు హత్తుకొని 'కనుపించని' కళ్ళతో ఆ బాబుని వైపు తేరిచూడసాగింది అక్కయ్య.

ఆమెకు దౌర్భాగ్యపు స్థితి కలుగ జేసిన నేను ఆమె నెలా సముదాయించాలో తెలీక మౌనంగా కన్నీరు కారుస్తూ ఉండిపోయాను.

అక్క పరిస్థితి బాగానే ఉండటంవల్ల బావగారు తిరిగి వెళ్ళిపోయారు. అంతా బావుందని అనుకొంటూండగా అనుకోని ప్రమాదం ముంచు కొచ్చింది. నిమిషాలమీద వాతం కమ్ముకొచ్చింది అక్కయ్యకు. డాక్టరు ఎంత ప్రయత్నించినా ఫలితంలేకపోయింది. ఆరోజుల్లో ఇన్ని మందులూ లేవు, వైద్యం ఇంత అభివృద్ధి చెందనూలేదు. అంతా నిమిషాల మీద జరిగిపోయింది. ఆ అమృత మూర్తి జీవన జ్యోతి ఆరిపోయింది.

బావగారు తిరిగి వచ్చారు. అక్కయ్య శరీరం మీద పడి విలపించారు. బాబును కౌగలించు కొని బావురుమన్నారు. కర్మలన్నీ యథావిధిగా జరిగిపోయినాయి.

ఆ తర్వాత బావగారు ఎంతో మారిపోయారు. ఎప్పుడూ దిగులుగా, ఏదోఆలోచిస్తున్నట్టు శూన్యంలోకి చూస్తూ ఉండిపోయే వారు. ఉండి ఉండి ఓ రోజున హఠాత్తుగా హాస్పిటల్ జ్ఞాపకం వచ్చింది. వెళ్ళి పోతానన్నారు. అప్పుడే ఎందుకు, కొన్నాళ్ళుండమని ఎంతో బతిమాలాము కాని ఊరకే కూచున్న కొందీ దిగులు ఎక్కువ అవుతుంది, హాస్పిటల్ పనిలో పడితే విచారం తగ్గుతుందన్నాక మేము వెళ్ళనివ్వక తప్పిందికాదు.

కాని వెళుతూ వెళుతూ పిల్లవాణ్ణి తీసుకు వెళ్ళి పోతానన్నారు. మేము ఎంతో అడ్డుపెట్టాం. "అక్కడ ఒక్కరూ ఉంటూ పిల్లవాణ్ణి పెంచటం సాధ్యం కా"దని ఎంతో నచ్చచెప్ప చూసింది అమ్మ. కావాలంటే బుద్ధి పుట్టి నప్పుడల్లా వచ్చి చూసివెళ్ళవచ్చునంది.

కాని బావ అన్నారు: "బాబు, సుగుణ నాకు ఈ లోకంలో వదిలిపోయిన స్మృతిచిహ్నం. ఆమె దివ్య స్మృతులకు జ్ఞాపకంగా ఉన్న ఈ పసి కందును కూడా నాకు దూరం చేయ కండి. నర్సుల సహాయంతో బాబును పెంచు తాను నేను" అంటూ ఆ పసికందును తీసుకొని ప్రయాణ మయ్యారు.

నేను అమ్మతో అన్నా-"బావతోకూడా కొన్ని రోజులుండి పిల్లవాడికి సదుపాయాలు చూసి వస్తా"అని. కాని అమ్మ ఒప్పుకుంది కాదు. అలా చేయటం బావుండదంది.

"అక్కయ్యకు నేనెంతో అన్యాయం చేశాను. నావల్ల ఆమె బ్రతుకంతా దుఃఖ మయమై పోయింది. ఇక ఆమె స్మృతి చిహ్నంగా ఉన్న బాబుకు ఏ లోటూ లేకుండా చేయాల్సిన బాధ్యత మనది. కనీసం నే నామెకు చేసిన పాపానికి పరిహారంగా అయినా ఈ బాబుకు సరిగా సదుపాయాలు కలుగ జేస్తే ఆమెఆత్మశాంతిస్తుంది" అని ఎంతో నచ్చచెప్ప చూశా.

కాని నేను అలా కూడా వెళ్లితే లోకం తప్పు

పడుతుందంది అమ్మ. చివరకు నే వెళతానవీ, కొన్ని రోజులుండి వస్తానసీ బయల్దేరబోయింది. కాని బావ ఎవ్వరూ తనతో కూడా రానవసరం లేదన్నాక ఆగిపోవాల్సి వచ్చింది. ఆ పసికందుతో వెళ్ళి పోయారు బావగారు.

ఆ రాత్రంతా నాకు నిద్రపట్టలేదు. అమృత మూర్తియైన అక్క తనువు చాలించింది. ఉన్నన్నాళ్ళూ అందర్నీ ఎంతో అభిమానంగా చూసింది. ఇప్పు డామె చనిపోయాక ఆమె కుటుంబాన్నీ, భర్తనూ, బిడ్డనూ అలావాళ్ళమానాన వదిలి వేయుటమా? అంత విచారంతో ఉన్న బావ ఆ పసికందును సరిగా చూడగలడా? వేళకు పాలులేక, సౌకర్యాలు సరిగా చూసేవాళ్ళులేక ఎంత అల్లాడిపోతాడో. అలా ఆ పసికందు రోదిస్తూంటే పరలోకంలోఉన్న ఆ మాతృహృదయం ఎంత తల్లడిల్లిపోతుంది... గాయపడిన హృదయంతో, అడుగడుగునా ఎదురవుతున్న పరాజయాలతో జీవితం సుఖ శాంతులకు దూరమైన బావ ఎలా జీవిస్తారు? ఎంత త్యాగమూర్తి ఆయన! కళ్ళులేని భార్యతో రెండు సంవత్సరాలు కాపురంచేసి తానేఆమెకుకళ్ళలావ్యవహరించిఆమెను ఆనంద పరచటానికి ఎంతో ప్రయత్నించారు. మరో వ్యక్తి అయితే కళ్ళులేని భార్యను స్వీకరించేవారా? అలా అయితే అక్క ఎంత బాధ పడేది? అటువంటి విశాల హృదయుడు బావ—ఇప్పు డాయన గతి ఏమిటి? వేళకు తిండీ నిద్రా కరువై ఏమైపోతారాయన? ఆ త్యాగమూర్తికి అంతకన్నా ఏం చేయలేనా?

గాయపడిన ఆయన హృదయానికి ఓదార్పు కావాలి. కలత చెందిన ఆయన మనస్సుకు శాంతి కావాలి. అవన్నా అందించే వ్యక్తులు కావాలి. అలా ఒంటరిగా వదిలివస్తే బావ ఎలా తయారవుతారు? అప్పుడు పిల్లవాడు ఏమైపోవాలి?

ఏంచేయాలి ఆ తండ్రీ కొడుకుల జీవితాలను ఉద్ధరించాలంటే?— ఎంతగానో ఆలోచించాను.

పిల్లవాణ్ణి సముదాయించ లేక బాధపడుతూన్న బావగారి విషాదవదనం ఒక వైపు, 'నా బిడ్డ గతి ఏంకాను?' అంటూన్నట్టున్న అక్కయ్య దీనవదనం మరోవైపు కనిపించసాగాయి.


నేను తనకు చేసిన అంతి అన్యాయాన్నీ మౌనంగా భరించిన ఆ ప్రేమ స్వరూపిణి బిడ్డ కోసం భర్తకోసం ఈ మాత్రం సహాయం చేయలేనా. నేను చేసిన పాపానికి పరిహారం ఇదే.

సూట్ కేసులోనికి బట్టలు సర్దుకొని శబ్దంలేకుండా స్టేషనువైపు నడిచాను కృతనిశ్చయముతో—తెలిస్తే అమ్మా నాన్నా వెళ్ళనివ్వరన్న భయంతో.

గుమ్మంలో నుండే పిల్లవాడి ఏడ్పు గుక్కపట్టి వినిపిస్తూంది. సముదాయించలేక సతమతమవుతున్నారు బావ చేతిలో ఉంచుకొని.

"ఇలా ఇవ్వండి బావా నేచూస్తా" అని పిల్లవాణ్ణి అందుకొన్నా వెక్కీ వెడుతూండగనే.

"ఇప్పుడే సర్సు వాణ్ణి నిద్ర పుచ్చి అలా వెళ్ళింది. అంతలోనే లేచి ఏడ్పు మొదలు



వెరచేస, కిరణించేస !

ఫోటో—ఎస్. రామకృష్ణ (మాయవరమ్)

పెట్టాడు" అన్నారు బావ.

"ఇహ ఫర్వాలేదు బావా బాబుకు. నేవచ్చేసేగా" అన్నా బాబును సముదాయిస్తూ.

అప్పుడు గుర్తువచ్చిందిలాఉంది నేనెలా అక్కడకు వచ్చేనా అని. "ఇదేమిటే? నువ్వెలా వచ్చావు. ఎందుకు వచ్చేవు. ఎవర్నీ రావద్దన్నాగా" అన్నారాయన ఆశ్చర్యంగా.

"అది సరే. తర్వాత చెప్తాగాని, మీరు నిన్నటి నుండీ అలాగే ఉన్నారా? ఇవి ఇంటిదగ్గర బయల్దేరేటప్పుడు వేసుకొన్న బట్టలు గదా? స్నానం అదీ చేయలేదా ఇవాళంతా? నామాట విని స్నానంచేసి బట్టలూ అవీ మార్చుకోండి. సగం భారం తగ్గుతుంది" అంటూ తొందరచేశా. నా బలవంతం మీద స్నానం అదీ కానిచ్చి భోజనం దగ్గర కూచొన్నారు. దగ్గర ఉండి అన్నీ తినిపించా.

"బావగారూ, మీరిలా దిగులుగా ఆహారం నిద్ర, హాస్పిటల్ అన్నీ మానివేసి బెంగ పెట్టుకొంటే అక్క ఆత్మ ఎంత అల్లాడిపోతుందో గమనించారా? మీరు చిరునవ్వుతో సంతోషంగా ఉండటమే ఆమెకు ఎప్పటికీ కావాల్సింది. ఆమె మీద మీకు నిజంగా ప్రేమ ఉంటే అదిలా కాదు చూపటం. మీరు ఆనందంగా ఉంటూ ఆమె కొడుకును, మీ బాబును పెంచి పెద్ద చేసి అభివృద్ధిలోనికి తెచ్చి ఆమె ఆత్మకు శాంతి కలిగించాలి" అని ఎంతో చెప్పాను.

ఆరోజు రాత్రే అమ్మా నాన్నా వచ్చేశారు నన్ను వెతుక్కొంటూ. నేను కనిపించక పోయేసరికి అక్కడే ఉంటాననుకొన్నారట. బావ వినకుండా నాకెంతో బోధించింది అమ్మ. అలా నే నొంటరిగా బావతో ఉండి పోవటం లోకవిరుద్ధమనీ, పలువురూ పలుమాటలు అంటారనీ ఏమేమో చెప్పింది.

అప్పుడు నేనన్నాను: "అక్క నాకు కలలో కనిపించి తన బాబును చూడమనిచెప్పింది. ఆమెకు నే చేసిన పాపానికి ఈ మాత్రం అయినా చేయ నివ్వండి. లేక పోతే దేన్లోనైనా దూకి ఛస్తాను. మీకు నేను కావాలనుకుంటే నన్నిలా వదిలి వేయండి" అంటూ ఏడిచాను.

బావ గారికి కూడా అలాగే చెప్పా. కొద్ది రోజులుండి వచ్చి వేయమని అమ్మా నాన్నా వెళ్ళి పోయారు.

ఆవేళనుండి బాబుకూ, బావగారికీ కావల్సిన సదుపాయాలన్నీ చూస్తూ ఉండిపోయా. బావగారు తిరిగి హాస్పిటల్‌కు వెళ్ళేలా చేశా.

ఆయన మనస్సుకు ఉల్లాసం కలిగించాలని వీలున్నప్పుడల్లా ప్రక్కనున్న పట్నానికి కారులో తీసుకువెళ్ళి సినిమాలూ అవీ చూపించేదాన్ని. ఇలా కొన్ని రోజులు గడిచాయి.

నాన్న గారు వచ్చేరు నన్ను తీసుక వెళ్ళటానికి. కాని నేను వెళ్ళటానికి ఒప్పుకోలేదు. బావ గారు కూడా ఎంతో చెప్పారు. "నీకు పరీక్షలు దగ్గరకొచ్చినయి లక్ష్మి. వెళ్ళి చదువుకో. ఇది ప్యాసై క్లాసు తెచ్చుకొంటే మెడిసిన్ చదవచ్చు" అన్నారు. నేనింక చదవననీ నేవెళ్ళిపోతే బాబుకు సరిగా జరుగదనీ చెప్పా.

"లక్ష్మి, నువ్వు నాకూ బాబుకూ చాలా ఉపకారం చేశావు. నిరాశ నిస్పృహల మధ్య ఏమై పోతానో తెలియ కుండా కొట్టుకొంటున్న స్థితిలో చేయూతనిచ్చేవు. నీ కారణంగా నేను తిరిగి

# కళంక శోభ

మామూలు మనిషినయ్యాను. ఇందుకు నేను చాలా కృతజ్ఞుణ్ణి. నాకు చేసినసనికి మీ అక్కయ్య ఆత్మ కూడా ఎంతో సంతోషించి ఉంటుంది. నామాట విని వెళ్ళిపోయి నీ చదువు సంగతి చూసుకో. నీ తలిదండ్రులకు కష్టం కలిగించకు" అన్నారు బావగారు.

నేను ఏడ్చాను. "నేనింక ఎలా చదువుకొంటాను? చదవ గలిగే స్థితిలో లేదు నా మనసు. బాబు నా ప్రాణం. బాబును వదిలి నేను ఉండలేను. బాబు కూడా నేను లేనిదే ఒక్క క్షణం కూడా ఉండలేడు. నేనింకేమీ కోరను. బాబుకు దాదిగా ఇక్కడ పడి ఉండనివ్వండి, చాలు. అలాకానినాడు నాకు పిచ్చి ఎక్కి తీరుతుంది. నిజం!" ఇహ మాట్లాడ లేక వెళ్ళి పోయారు నాన్న గారు.

నెలలు గడిచి పోతున్నాయి. నన్ను వచ్చి పొమ్మని ఉత్తరాలు వ్రాస్తూనే ఉన్నారు. నేను మామూలుగానే ఉన్నాను.

ఓ నాడు అమ్మ హఠాత్తుగా వచ్చేసింది. "నేనలా బావదగ్గర ఒంటరిగా ఉండటం గురించి బంధువులంతా ఏమేమో అంటున్నారనీ, అలా ఉంటే నాకింక పెళ్ళికాదనీ, కుటుంబానికే ఇదో కళంకంగా మారుతుందనీ" అంది నాతో కన్నీరు పెట్టుకొంటూ.

"అననీయమ్మా. ఎవరెలా అనుకుంటే మనకేం? అక్కయ్య కుటుంబం గురించి 'ఆమెవాళ్ళ' అభివృద్ధి గురించి నే చేస్తున్న మంచి పనులకు అట్టే కళంకం వచ్చినా 'శోభ'గానే భావిస్తాను. ఈ విధంగా అయినా అక్కకు చేసిన అన్యాయానికి పరిహారం జరుగుతుంది" అన్నా నేను.

ఆరాత్రే బావ గారితో ఈ విషయాలుఅన్నీ చెప్పివేసింది అమ్మ. బావగారు అన్నారు: "మా గురించి ఇంత బాధపడుతున్నావు వరలక్ష్మి. నీ జీవితానికి ఇలాంటి కళంకం వస్తే నీ తర్వాత బతుకేంగాను" అన్నారాయన.

"మరేం ఫర్వాలేదు. నేను చేస్తున్నది మంచి పని అని నాకు నమ్మకం ఉంది. ఇంకేం కళంకం వచ్చినా నేను బాధపడను. ఈ విధంగా నాకొచ్చిన కళంకాన్ని నాజీవితానికో 'శోభగా', నామానసత్వానికి 'చిహ్నంగా', నాకు అక్కయ్య మీద గల ప్రేమకు 'గీటురాయిగా' భావిస్తాను కాని నేను బాబును వదిలి పోను" అన్నా.

నా మొండితనానికి ఆశ్చర్య పోయారు ఇరువురూ.

అప్పుడు అమ్మ బావగారితో అంది— "వరం బాబునూ మిమ్మల్నీ వదలనంటూంది. మీరు బాబును వదలలేరు. ఆమె ఇలా ఇక్కడ ఉండటం భావ్యంగా లేదు. కాబట్టి నేనోమాట చెబుతాను. మీరు మరోలా అనుకోకండి. మీరు వరాన్ని భార్యగా స్వీకరించండి" అంది అమ్మ అనలేక అనలేక.

బావ కంగారు పడ్డారు. "వద్దండీ. ఈ పని చేయలేను. నా జీవితంలో సుగుణ ఆక్రమించిన స్థానం మంగాహారికిస్తే ఆమె నన్ను క్షమించదు" అన్నారు.

"కాదు. అలా ఎప్పటికీ కాదు. ఎప్పటికైనా మీరు సుఖంగా ఉండటమే సుగుణ కోరేది. ఆమె స్థానంలో ఆమె కుటుంబం కోసం ఇంత పాటుపడుతూన్న చెల్లెలు ఉండగాలే ఆమె ఆత్మ విశ్రాంతగా ఉంటుంది. ఇలా చేయటమే అందరికీ శ్రేయస్కరం. లేనట్లయితే వరం జీవితం ఎటూ కాకుండా పోతుంది" అంది అమ్మ. బావగారు రాత్రంతా ఆలోచించేరు.

"నీకోసం ఒప్పు కొంటున్నాను వరలక్ష్మి. నీ జీవితం పాడైపోవటం ఇష్టంలేక, బాబు సుఖాన్ని కోరే నీవంటి తల్లి వాడికి లభిస్తే వాడికి కన్నతల్లి లేని కొరత తీరుతుంది" అన్నారు మర్నాటి ఉదయం.

నేను మౌనంగా అంగీకరించా.

ఆ సంవత్సరమే మా ఇరువురికీ వివాహం జరిగి పోయింది. ఆ బాబువే నువ్వు. ఆయనే మీ నాన్న గారు.

ఇప్పుడు చెప్పు బాబూ. నేను నీ అమ్మనేనా? నీ కన్న తల్లికి నేను చేసింది అన్యాయమేనా? చెప్పు బాబూ" అంది వరలక్ష్మి చెబుతూన్న కథను ముగించి, దీర్ఘంగా నిట్టూరుస్తూ. ఆమె కళ్ళ వెంట నీరు ధారగా కారుతూంది.

రవి ఒక్క పరిగా వచ్చి ఆమె పాదాలమీద వాలి పోయాడు.


"నువ్వు నిజంగా అమృత మూర్తివమ్మా. నాకోసం నాన్నగారి కోసం ఎంత త్యాగం చేసేవు. కన్న తల్లి ఎటువంటిదో నాకు తెలియదు. కాని నీవు నిజంగా దేవతవమ్మా. ఇన్నాళ్ళూ ఈ విషయంకూడా తెలియ కుండా ఎంత ప్రేమగా పెంచేవు. ఇటువంటి ఉత్కృష్టమైన వ్యక్తులు నాకు తలిదండ్రులుగా ఉన్నందున నా జన్మ ధన్య మైనది" అంటూ కన్నీరు కార్చాడు రవి.

"ఇలా చూడు రవీ. నీవు రోజూ పూజచేసే ఆ తైల వర్ణ చిత్రంలోని వ్యక్తే నీ తల్లి. నా అక్క, అప్రేమ మయి. నీకిన్నాళ్ళనుండీ ఆమె ఎవరో సరిగా తెలియ కుండానే, అలవాటుగా రోజూ పూజలు చేస్తున్నావు. ఆమె మన కుటుంబ దేవత. ఆమెకు పూజచేస్తే మేలు జరుగు తుంది— అనే చెప్పాను నీకు..... ఇహ ఈ విషయాలేవీ నీ తమ్ముళ్ళకూ చెల్లాయిలకూ తెలియ నివ్వకు" అంటూ ఆ పటంలోకి చూస్తూ అంది వరం.

"అమ్మా!" అంటూ చేతులు జోడించాడు రవి ఆ పటం ముందు నిలిచి.

వాళ్ళను వెతుక్కొంటూ అప్పుడే ఆ గదిలోనికి వచ్చిన భర్త డాక్టర్ రఘునాథరావు గారివైపు చిరునవ్వుతో చూసింది వరలక్ష్మి.

రఘునాథరావుగారి కళ్ళు సంతృప్తితో మెరిశాయి. ★

బ్రాంచీలు: వాల్తేరు ఆర్. ఎస్.
సికింద్రాబాద్ —3560 కింగ్సువే

పాదముల దురద
చర్మము దురద

మీ చర్మము యొక్క దురద, మంట మీకు పూర్తిగా అశాంతి కలిగించుచున్నదా? మీ చర్మము పగిలి, రక్తము కారుచున్నదా? పాదముల వేళ్ళసందున పగుళ్ళు ఏర్పడినవా? ఇట్టి పగుళ్ళు యింకనూ హెచ్చుచున్నవా? ఇట్టి చర్మ వ్యాధులను కలిగించు క్రిమి వేర్వేరు నామములతో వ్యవహరింప బడుచున్నది. మీ చర్మ వ్యాధులు పూర్తిగా తొలగుటకు అందుకు కారణభూతములైన క్రిమి సంపత్తిని నశింప చేయవలయును. శాస్త్రోక్తముగా తయారైన నిక్సోడెర్మ్ (NIXODERM)తో మొదటి పూతకే దురదతగ్గి, క్రిములు నశించి చర్మము యథా ప్రకారముగా మృదువై (?) గును, నిక్సోడెర్మ్ (NIXODERM) జయప్రదముగా దురదను పోగొట్టి, కాళ్ళ పగుళ్ళు నయము చేయుటకు తోడ్పడి తదితర గజ్జి, మొటిమలు, పీడ, కురుపులు, తామర మొదలగు శారీరక చర్మ వ్యాధులనుగూడ నయము చేయును. మీకు పూర్తిగా గుణమివ్వ, సంతృప్తి పరచగల నిక్సోడెర్మ్ (NIXODERM)ను నేడే మీ కెమిస్టు వద్ద కొనండి.